## 21

# యెరూషలేము: దర్శనపు లోయ

## (యెషయా 22)

మూడు దేవోక్తులు - లేదా ఒక్క దేవోక్తి యొక్క మూడు విభజనలు - ఇది 22వ అధ్యాయంలో గుర్తించగలం. మొదటిది చాలా పెద్దది. ఇది యెరూషలేమును సూచిస్తుంది (1-14 వచనాలు). పట్టణంలో సంభవించిన విపత్తును ఏవిధంగా పట్టించుకోని షెబ్నా యొక్క అశ్రద్ధను బట్టి అతన్ని దించివేయడానికిది తార్కాణం (15-19 వచనాలు). చివరిగా ఎంతో బాధ్యతాయుతమైన స్థితికి ఎల్యాకీమును హెచ్చించడం గురించి చెప్పబడింది (20-25 వచనాలు).

### యెరూషలేము దాని వెలుగును శ్రేష్ఠతను కోల్పోవడం (22:1-14)

దర్శనపులోయను గూర్చిన దేవోక్తి
-ఏమివచ్చి నీలోనివారందరు మేడలమీది కెక్కియున్నారు?
అల్లరితో నిండి కేకలువేయు పురమా,
ఉల్లాసముతో బొబ్బలుపెట్టు దుర్గమా,
నీలో హతులైనవారు ఖడ్గముచేత హతముకాలేదు
యుద్ధములో వధింపబడలేదు.
నీ అధిపతులందరు కూడి పారిపోగా విలుకాండ్లచేత
కొట్టబడకుండ పట్టబడినవారైరి.
మీలో దొరికినవారందరు పట్టబడి దూరమునకు పారిపోయిరి
నేను సంతాపము కలిగి యేడ్చుచున్నాను
నాకు విముఖులై యుండుడి
నా జనమునకు కలిగిన నాశనమునుగూర్చి నన్ను ఓదార్చుటకు తీవరపడకుడి.
దర్శనపు లోయలో సైన్యములకధిపతియు ప్రభువునగు
యెహోవా అల్లరిదినమొకటి నియమించియున్నాడు
ఓటమి త్రొక్కుడు కలవరము ఆయన కలుగజేయును
ఆయన ప్రాకారములను పడగొట్టగా కొండవైపు ధ్వని వినబడును
ఏలాము యోధులను రథములను రౌతులను సమకూర్చి
అంబులపొదిని వహించియున్నది.
కీరు డాలు పై గవిసెన తీసెను
అందుచేత అందమైన నీ లోయలనిండ రథములున్నవి
గుఱ్ఱపురౌతులు గవినియొద్ద వ్యూహమేర్పరచుకొనుచున్నారు.
అప్పుడు యూదానుండి ఆయన ముసుకు తీసివేసెను.
ఆ దినమున నీవు అరణ్యగృహమందున్న ఆయుధములను కనిపెట్టితివి.
దావీదు పట్టణపు ప్రాకారము చాలామట్టుకు పడిపోయినదని
తెలిసికొని దిగువనున్న కోనేటి నీళ్లను మీరు సమకూర్చితిరి.

యెరూషలేము యిండ్లను లెక్క పెట్టి ప్రాకారమును
గట్టిచేయుటకును ఇండ్లను పడగొట్టితిరి
పాత కోనేటినీళ్లు నిలుచుటకు ఆ రెండు గోడలమధ్యను చెరువు కట్టితిరి
అయినను దాని చేయించిన వానివైపు మీరు చూచినవారు కారు
పూర్వకాలమున దాని నిర్మించినవానిని మీరు లక్ష్యపెట్టకపోతిరి.

ప్రవక్త దీనిన యిలా అంటున్నాడు, "దర్శనపులోయను గూర్చిన దేవోక్తి" (1 వచనం). కొంతమంది వ్యాఖ్యానకర్తలు "దర్శనపులోయ" అనేదాన్ని గురించి ప్రస్తావిస్తు యిది మరేదో కాదు యెరూషలేము అంటూ కొంత వ్యంగ్యముగా మాట్లాడుచున్నారు.[1] John N. Oswalt గారు యిలా వ్యాఖ్యానిస్తున్నారు, "యెరూషలేము దూరంనుండి వీక్షించగల్గురీతిగా ఒక కొండ కాదు కాని అది ఏమియు కనిపించని లోయ మాత్రమే."[2]

ఈ పరిస్థితులు సంభవించిన విషయాలు వివరించబడిన వచనాలు ఆ సమయ సందర్భాలను గురించి ఎప్పుడో అన్న కాల సమయాలు నిర్ణయించడం కష్టతరమైనపని. ఇక్కడ అర్థమైతే ఎంతో స్పష్టంగాయున్నది. ఇక్కడ పట్టణ పరిస్థితి ఎలావున్నదంటే "అల్లరితో నిండి" కేకలు వేయుచూ "ఉల్లాసముతో బొబ్బలు" పెట్టుచున్నది (2 వచనం), అందుచేత ప్రజలు గొప్ప విపత్తు ఎదుర్కొనబోవుచున్నారు. మనసుంచి పనిచేయని నాయకులెందరో దాన్ని నడిపిస్తున్నారు గనుక "ఓటమి, త్రొక్కుడు, కలవరము ఆయన కలుగచేయును" (5 వచనం). అందుచేత అధిపతులందరు కూడి పారిపోగా "విలుకాండ్లచేత కొట్టబడకుండ పట్టబడినవారై" (3 వచనం); వీరు ఎదురు పోరాడి తమ్మును తాము రక్షించుకొనుకముందే వారు పట్టబడుచున్నారు.

తనకెంతో ప్రియమైన ఈ పట్టణం పట్టబడుట చూచి యెషయా "సంతాపము కల్గి ఏడ్చుచున్నాడు" (4 వచనం). "నా జనుల కుమార్తె యొక్క నాశనమును" అతడు ఆలోచింపగా అతనిని ఆదరించలేకయున్నారు. "నా జనుల కుమార్తె" అన్న పదం యెషయాలో (ఆంగ్లములో) యిక్కడ మాత్రమే కనిపిస్తుంది. దేవుని చిత్తమునుండి తొలగిపోయిన ఆయన ప్రజలను యిది సూచిస్తుంది. అప్పటి యెరూషలేముపైకి వచ్చిపడిన అవమానమును గూర్చి చెప్పడానికి (యిర్మీయా 8:11, 21, 22) క్రీ.పూ. ఆరవ శతాబ్దంలో యిర్మీయా ఉపయోగించాడు.

భవిష్యత్‌లో జరిగే సంభవాలను గురించి అయినప్పటికి యెషయా భూత కాలంలో మాట్లాడినట్లు యెషయా మాట్లాడుతున్నాడు. వాస్తవంగా చెప్పాలంటే, యిది "ప్రవక్త యొక్క విధానం విధ్యుక్తధర్మం": రాబోవు విషయాల గురించి ప్రభువు సెలవిస్తున్నాడంటే అవి జరిగిపోయాయి అన్నంతగా వివరించడం సబబైన విషయం.[3] ఈ తర్జుమా లేక వివరణ సరైనదైనట్లయితే యిది రాబోవు బబులోను చెరను గురించి చెబుతుందని గ్రహించనగును. ఇక్కడ యిది మరో విధంగా కూడ అయుండవచ్చు. అదేమనగా దేవుడు జోక్యం చేసుకొని యుద్ధరంగంనుండి అష్షూరు సైన్యాలను పట్టణంనుండి తరిమివేసినప్పుడు ప్రజల్లో ఎంత ఆనందం వెలువరిసిందో ఆ ఆనందోత్సాహాలను వివరించిన సందర్భమిది (యెషయా 37:36; 2 రాజులు 19:35).[4]

ఏలాము, కీరు పట్టణాలు యూదా రాజ్యంతో యుద్ధానికి దిగాయి. ఏలాము పురాతన బబులోనుకు రాజధాని, యిది యూఫ్రటీసు నదికి తూర్పుగాయున్నది. కీరు అనునది కూడ సహజంగా ఆ దరిదాపుల్లోనేయున్నది. తిగ్లత్పిలేసెరు III (పుల్) దమస్కు ప్రజలను చెరగొని

పోయిన స్థలం కూడ యిదే (2 రాజులు 16:9). ఆమోసు ప్రవచించిన ప్రదేశం కూడ యిదే (ఆమోసు 1:5).

6 మరియు 7 వచనాలు యుద్ధ సన్నాహాలను గురించి, ఏలాము యోధులను, రథములను రౌతులను సమకూర్చి యెరూషలేము గవునులను చొచ్చుకొని రావడం గురించి (6 వచనం) వివరిస్తున్నాయి. ఆ లోయ మరియు పట్టణ గవునులు శత్రు సేనద్వారా ఆక్రమించబడినవి (7 వచనం). దేవుని ప్రజలు కేవలం వారి శక్తి సామర్థ్యాలపై, సాధన సంపత్తు పై ఆధారపడి యున్నారే గాని ప్రభువే "యూదానుండి ముసుగు తీసివేసెనని" (8 వచనం) గ్రహించలేకపోతున్నారు. ప్రాకారము చాలా మట్టుకు పడిపోయిందని తెలిసికొని దిగువనున్న కోనేటిని సమకూర్చుచున్నారు (9, 10 వచనాలు).

"పాత కోనేటినీళ్లు నిలుచుటకు ఆ రెండు గోడలమధ్యను చెరువు కట్టితిరి" (11ఎ వచనం). బహుశ యిది హిజ్కియా యొక్క ఊటనీళ్ళనబడిన యెరూషలేములోని గీహోను నీటిబుగ్గను గూర్చి సూచించడమైయుండవచ్చు (2 దినవృత్తాంతములు 32:2-4). కఠినమైన శిలలగుండా త్రవ్వకాలు ప్రారంభించారు. పనివారు వారు చేపట్టిన దానికి కార్య రూపం కల్పించడం వారి విధి. క్రీ.పూ. 700 సంవత్సరానికల్లా వారి పనిని ముగించివేశారు. వెంటనే వారు చేసిన ఘనకార్యాన్ని ఒక శిలాఫలకంపై వ్రాసి ఆ ఊట నీటి బుగ్గ యొద్ద ఆవిష్కరించారు. తర్వాత ఇది క్రీ.శ. 1880లో బయటపడింది. ఇది సిలోయము కోనేరునుండి ఇరవై అడుగుల దిగువన బయటపడింది. అది వారు వెదికి తీసి ఇశ్రాయేలులోని ఒక పునరావస్తు ప్రదర్శనాలలో (మూజియంలో) భద్రపరచారు. యిప్పటికీ దాన్ని అందరు చూస్తున్నారు.[5]

యూదా ప్రజలు కేవలం వారి శక్తి సామర్థ్యాల మీద వారివారి సాధన సంపత్తుమీద మాత్రమే ఆధారపడ్డారు. సిలోయము కోనేరుమీద వారి ప్రణాళికంతా ఆధారపడివుంది. కాని దాని నిర్మాణకుడైన దేవుని మీద కాదు సుమా (11బి వచనం). వారికి పూర్తి రక్షణ కల్పిస్తున్న ప్రభువునందు నమ్మిక ఉంచలేకపోయారు.

> ఆ దినమున ఏడ్చుటకును అంగలార్చుటకును తలబోడి
> చేసికొనుటకును గోనెపట్ట కట్టుకొనుటకును
> సైన్యములకధిపతియు ప్రభువునగు యెహోవా మిమ్మును పిలువగా
> రేపు చచ్చిపోదుము గనుక తిందము త్రాగుదము అని చెప్పి,
> యెడ్లను వధించుచు గొఱ్ఱెలను కోయుచు మాంసము తినుచు
> ద్రాక్షారసము త్రాగుచు మీరు సంతోషించి ఉత్సహించుదురు.
> కాగా ప్రభువును సైన్యముల కధిపతియునగు యెహోవా నాకు ప్రత్యక్షుడై
> నాకు వినబడునట్లు ఇట్లనుచున్నాడు
> -మీరు మరణము కాకుండ ఈ మీ దోషమునకు ప్రాయశ్చిత్తము కలుగదని
> ప్రభువును సైన్యములకధిపతియునగు యెహోవా
> ప్రమాణ పూర్వకముగా సెలవిచ్చుచున్నాడు.

"అందువల్ల" (12 వచనం) అనేది యింతకుముందుచెప్పిన దానికి ముగింపుగా నిలుస్తుంది. పశ్చాత్తాపానికి ఒప్పుకోలుకు దేవుడు పిలుపునిస్తున్నాడు. "దుఃఖించడానికి, రోధనకు తలబోడి చేయించుకోవడం, గోనెపట్టకట్టుకోవడం" అనునవి ఎంతో వేదన వ్యధకు సూచనలైయున్నాయి. మన ఆరాధన అనేది నిజమైన హృదయ పరివర్తనతో చేయనట్లయితే,

బాహ్యరూపకులైన దుఃఖం రోధన "ఎలాంటి విలువ లేనిదై మరియు బూటకమైనదై" యుంటుంది.[6]

మనము దేవుని పిలుపుకు జవాబివ్వడానికి "బదులు" (13 వచనం), యూదా ప్రజలు అన్ని రకాలైన వ్యక్తిగత దురలవాట్లలో మునిగి తేలుచూ దుర్భరమైన జీవితం జీవిస్తున్నారు. వాళ్ళ ఆలోచనా సరళి ఎలా ఉందంటే: "రేపు చచ్చిపోదుము గనుక రండి తిందము, త్రాగుదము" అన్నట్లున్నది. పౌలు కొరింథీ క్రైస్తవులకు వ్రాస్తూ ఈ విషయంలో ఈ వివాదం మంచిది కాదని గట్టిగా హెచ్చరించాడు (1 కొరింథీయులకు 15:32).

ప్రజలు వారి వారి దుష్ట మార్గాలనుండి మరలవలెనని ప్రభువు ఎంతగానో కోరుకున్నాడు. అలా చేయనట్లయితే వారి పాపాల్లో వారు చస్తారు, యెషయా యిలా అంటున్నాడు, "ప్రభువును సైన్యముల కధిపతియునగు యెహోవా నాకు ప్రత్యక్షుడై నాకు వినబడునట్లు ఇట్లనుచున్నాడు" (14 వచనం). Edward J. Young గారు ఈ ప్రవచనాత్మక బయల్పాటును గురించి యిలా అంటున్నాడు: "పట్టింపులేనితనము, పాప భూయిష్టములో దుష్ట విధానములో బ్రతికే ప్రజలకు తప్పక నాశనం సంభవిస్తున్నదని ప్రవక్త ఎంతో నమ్మకంగా ప్రవచిస్తున్నాడు. పై 14వ వచనాల్లో ఈ సందర్భాన్ని గురించిన పూర్తి వివరణ కనిపిస్తుంది."[7]

### షెబ్నా, విపత్తు సమయంలో పట్టింపులేకుండ ఉంది (22:15–19)

షెబ్నాను గురించి నా సందేశము యెరూషలేమును గురించిన దేవోక్తి కొనసాగింపుగా ఉన్నది. యెరూషలేము ప్రజల పట్టింపులేని తనాన్ని గురించి వివరిస్తుంది. షెబ్నాను గురించిన ప్రత్యక్ష వివరణలో ఇది అర్థం అవుతుంది. Homer Hailey గారు యిలా అంటున్నారు,

> అతడు ఆనాటి శరీర సంబంధమైన స్వభావాలను గురించి మాట్లాడుచున్నాడు: సుఖ సంతోషాలు, విలాసాలు వ్యక్తిగత పేరుప్రతిష్ఠలు ఆనాటి విధానాలు, అతడు చరిత్రాత్మక పాత్ర అయినప్పటికి అతడు ఆనాటి రాజకీయ సంబంధమైన వ్యక్తిగత పేరు ప్రతిష్ఠతలను గురించి స్పష్టీకరిస్తున్నాడు.[8]

హిజ్కియా కుటుంబములో షెబ్నా ఒక గృహ నిర్వాహక అధికారిగా స్థానం సంపాదించుకున్నాడు (2 రాజులు 18:18). ఇతడు రాజు పక్షంగా అష్షూరు అధికారులతో మంతనాలు జరపటానికి దూతగా పంపించబడినవాడు (2 రాజులు 18:18–37).

> ప్రభువును సైన్యములకధిపతియునగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు
> –గృహ నిర్వాహకుడైన షెబ్నా అను ఈ విచారణకర్తయొద్దకు పోయి అతనితో ఇట్లనుము
> –ఇక్కడ నీ కేమి పని? ఇక్కడ నీ కెవరున్నారు?
> నీవిక్కడ సమాధిని తొలిపించుకొననేల?
> ఎత్తయినస్థలమున సమాధిని తొలిపించుకొనుచున్నాడు
> శిలలో తనకు నివాసము తొలిపించుకొనుచున్నాడు
> ఇదిగో బలాఢ్యుడొకని విసరివేయునట్లు
> యెహోవా నిన్ను వడిగా విసరివేయును.
> ఆయన నిన్ను గట్టిగా పట్టుకొనును
> ఆయన నిన్ను మడిచి యొకడు చెండు వేసినట్టు
> విశాలమైన దేశములోనికి నిన్ను విసరివేయును.

నీ యాజమానుని ఇంటివారికి అవమానము తెచ్చినవాడా,
అక్కడనే నీవు మృతిబొందెదవు
నీ ఘనమైన రథములు అక్కడనే పడియుండును
నీ స్థితినుండి యెహోవానగు నేను నిన్ను తొలిగించెదను
నీ ఉద్యోగమునుండి ఆయన నిన్ను త్రోసివేయును.

"గృహనిర్వాహకుడు" (*sakan*; 15 వచనం) అనే పదం పురుష లింగముగా ప్రస్తావించబడినది. (దావీదు యొక్క దాది విషయంలో స్త్రీ లింగముగా ప్రస్తావించబడినది 1 రాజులు 1:2–4.) J. Alec Motyer గారు యిలా అడిగారు, "ఈ విధంగా చిత్రీకరించడం అసభ్యానికి సూచనగా ఉందా, ఇలాంటి ప్రవర్తనను కనబరచడంవలన షెబ్నాకు ఒక ప్రత్యేకత సంతరిస్తుందనే భావమా?"[9]

షెబ్నాను గురించి దేవుని ప్రశ్న ఏమనగా "–ఇక్కడ నీకేమి పని? ఇక్కడ నీ కెవరున్నారు? నీవిక్కడ సమాధిని తొలిపించుకొననేల ...?" (16 వచనం). దేవుని తీర్పు ఒక దేశానికే కాదు ప్రతి వ్యక్తికి కూడా. ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేకంటే చావునందు విశ్రాంతిగా పరుండియుండే ఆ విశ్రాంతి స్థలం కోసం షెబ్నా మనసు కలిగియున్నాడని 1 నుండి 14 వచనాలు తెలుపుతున్నాయి.[10]

షెబ్నాకు ఎంతో విలువైన సకలలాంచనాలతో కూడిన సమాధి క్రియలు లేకపోయియుండవచ్చు. అంతేగాక దేవుడే స్వయంగా అతనిపై చేయివేసి ఎంతో కఠినంగా అతని ఉద్యోగాన్ని పీకివేసినంతపని జరిగింది. అతనిని ఒక "పెద్ద విశాలమైన దేశంల్లో పడవేశాడు," అతడు అవమానం సిగ్గుతో అంతరించి పోతాడు (17–19 వచనాలు).

### ఎల్యాకీము, ఎలాంటి పరిస్థితి ఎదురైన నమ్మకంగా నిల్చాడు (22:20–25)

ఒక రాజ్యాధికారి స్థాయికి వచ్చిన ఎల్యాకీము అటు ప్రభువుకు మరియు రాజుకు నమ్మకత్వాన్ని కనబరిచాడు. 20వ వచనం తప్ప మిగతా ఎల్యాకీమును సూచిస్తున్న బైబిలు రెఫరెన్స్‌లు అతన్ని షెబ్నా మరియు లేఖికుడనబడిన ఆసాపు కుమారుడైన యోనాతో పోల్చి చెప్పబడింది.

ఆ దినమున నేను నా సేవకుడును హిల్కీయా కుమారుడునగు ఎల్యాకీమును పిలిచి అతనికి
నీ చొక్కాయిని తొడిగించి నీ నడికట్టుచేత అతని బలపరచి నీ అధికారమును అతనికిచ్చెదను;
అతడు యెరూషలేము నివాసులకును యూదా వంశస్థులకును తండ్రియగును.
నేను దావీదు ఇంటితాళపు అధికారభారమును అతని భుజముమీద ఉంచెదను.
అతడు తీయగా ఎవడును మూయజాలడు.
అతడు మూయగా ఎవడును తీయజాలడు.
దిట్టమైనచోట మేకు కొట్టినట్టు నేను అతని స్థిరపరచెదను
అతడు తన పితరులకుటుంబమునకు మాన్యతగల సింహాసనముగా నుండును.
గిన్నెలవంటి పాత్రలను బుడ్లవంటి సమస్తమైన చిన్న చెంబులను
అనగా అతని పితరుల సంతాన సంబంధులగు పిల్లజల్ల
    లందరిని అతనిమీద వ్రేలాడించెదరు.
సైన్యములకధిపతియగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు.
ఆ దినమున దిట్టమైన చోట స్థిరపరచబడిన

ఆ మేకు ఊడదీయబడి తెగవేయబడి పడును
దానిమీదనున్న భారము నాశనమగును
ఈలాగు జరుగునని యెహోవా సెలవిచ్చియున్నాడు.

“నా సేవకుడైన ఎల్యాకీము” (20 వచనం) ఇది షెబ్నాను పునః ప్రతిష్ఠించిన విధానానికి విభిన్నంగా యున్నది. “అతని బలపరచి నీ అధికారమును అతనికిచ్చెదను” అని ప్రభువు అంటున్నాడు (21 వచనం). షెబ్నాను దింపివేసి ఎల్యాకీమును హెచ్చించడం గూర్చి యెషయా ప్రవచిస్తున్నాడు. ఎల్యాకీమును “యింటి యజమానిగా” ఇది కొద్ది కాలంలోనే జరిగింది. ఎందుచేతనంటే, 2 రాజులు 18 మరియు యెషయా 36 మరియు 37 విభాగాలు ఎల్యాకీము రాజు యింటి యజమానిగా నియమితుడవడాన్ని గురించి ప్రస్తావించబడింది.[11] ఎల్యాకీము యొక్క తండ్రి హిల్కీయా. హిల్కీయా అనబడిన ప్రధాన యాజకుడు క్రీ.పూ. ఏడవ శతాబ్దంలో రాజైన యోషియా పరిపాలించిన కాలంలో జీవించాడు. అయినప్పటికి అసలితడు ఎల్యాకీము యొక్క తండ్రి ఔనా కాదా అన్న అనుమానాలు కూడ లేకపోలేదు. అతని తండ్రికి ఒకవేళ ఏదయినా అధికారం ఉంటే దానికి అధికారియై యున్నాడా అన్న సంగతిని మనకు తెల్పబడలేదు.

“దావీదు యింటితాళపుచెవి” (22 వచనం) అనే మాటలు ఏదైనా స్పష్టమైన నిర్ణయం చేయడానికి అధికారాన్ని కలిగియుండుటకును, అతనికివ్వబడిన శక్తివంతమైన అధికారానికి ప్రతీకగా నిలుస్తాయి. “అతడు తీయగా ఎవడును మూయజాలడు” అనునది “అతని అధికారానికున్న స్థాయని, గొప్ప నిర్ణయాలు చేయడానికి అతనికున్న స్వాతంత్ర్యాన్ని గూర్చి వ్యక్తం చేస్తున్నాయి.”[12]

ప్రభువు యింకా యిలా అంటున్నాడు, “దిట్టమైనచోట మేకు కొట్టినట్టు నేను అతని స్థిరపరచెదను” (23 వచనం). ఆ రాజ్యములో ఎల్యాకీము శక్తి, పేరు ప్రతిష్ఠలు కలిగి సేవచేయుటకై యున్నాడు. “తన పితరులకుటుంబమునకు మాన్యతగల” (24 వచనం) అనేది అతని పై నిలిచియుంటుంది. షెబ్నా కించపరచబడినాడు, కాని అతని నమ్మకత్వం, మరియు నిజాయితిని బట్టి ఎల్యాకీము గౌరవించబడినాడు. ఎల్యాకీమునకు యివ్వబడిన ప్రతిభ, గౌరవం ఎంతైనా సరిపోయిందే కాదు.

ఎందుచేతనంటే దేవుడులేని ప్రజలపైకి వస్తున్న బీభత్సాన్ని త్రిప్పికొట్టడానికి అది సరిపోదు. ఈ ప్రవచనం యొక్క చివరి భాగం “ఆ దినమున దిట్టమైన చోట స్థిరపరచబడిన ఆ మేకు ఊడదీయబడి తెగవేయబడి పడును” (25 వచనం). ఇక్కడ ప్రవక్త నొక్కివక్కాణించునదేమంటే, ఒక దేశం మీదికి వచ్చిపడే దేవుని తీర్పును నిలిపివేయడానికి ఏదో ఒక్క నీతిమంతుడు చేసే కార్యాలవలన జరుగదు లేక సరిపోదు.

---

సూచనలు

[1]Terry Briley, *Isaiah,* vol. 1, The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 2000), 222; John N. Oswalt, *The Book of Isaiah, Chapters 1-39,* The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 405. [2]Oswalt, 409. [3]Homer Hailey, *A Commentary on Isaiah* (Grand Rapids, Mich.: Baker Book House, 1985; reprint, Louisville, Ky.: Religious Supply, 1992), 183. [4]John T. Willis,

*Isaiah*, The Living Word Commentary on the Old Testament (Abilene, Tex.: ACU Press, 1980), 251. [5]ఈలాటి కొలను (తూము) ఎలా రాతిలో చెక్కబడిందో వివరణను గురించిన అనువాదం James B. Pritchard, ed., *Ancient Near Eastern Texts Relating to the Old Testament,* 3d ed. (Princeton: Princeton University Press, 1969), 321లో యిచ్చాడు. [6]Oswalt, 414. [7]Edward J. Young, *The Book of Isaiah,* vol. 2, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1969), 104. [8]Hailey, 185. [9]J. Alec Motyer, *The Prophecy of Isaiah: An Introduction & Commentary* (Downers Grove, Ill.: InterVarsity Press, 1993), 187. [10]Hailey, 185.

[11]2 రాజులు 18:18, 37; యెషయా 36:3, 22 చూడు. [12]Hailey 187.

# వాక్యభాగాన్ని బోధించుట

ఎడ్డీ క్లోయర్

## ❖❖❖ విజయపంథాలో వీగిపోయిన తీరు ❖❖❖ (22 అధ్యాయము)

ఈ ప్రవచనం వెనుకయున్న పరిస్థితులేమంటే, క్రీ.పూ. 701లో సన్హెరీబు బారినుండి యెరూషలేమును కాపాడడం గురించి ఎక్కడలేని సంతోషం ఆనందాలతో ఈ వాక్యభాగం ప్రారంభమవుతుంది. ఈ ఆనందోత్సాహాల వెనుకవున్న వాస్తవమేమనగా, ఆనాటి గొప్ప శక్తివంతమైన మిలిటరీ నాయకులను సైతం అధిగమించి విజయ పరంపరలు సాదిస్తున్న యూదా పురవాసులు చేస్తున్న గొప్ప సంచారం అంబరాన్ని దాటినంతగా కనిపించడమే.

యెషయా మాత్రం ఈ సంబరంలో పాల్గొనలేదు. అతని హృదయ వేదనంతా ఏమనగా, యెరూషలేం ప్రజలమీదకు నాశనం వచ్చి పడుతున్న సందర్భంలో యూదా నాయకులు వారి విషయం శ్రద్ధవహించి వారిని ఆదుకోకపోగా, అక్కడనుండి పారిపోవడమే. ఇంకా ఏమనగా విజయమనేది తాత్కాలికమే; దేవుడు యెరూషలేమును దాని పాపాన్ని బట్టి శిక్షిస్తాడు, నాశనం చేస్తాడు. అందుచేత ఈ ఆనందోత్సాహాల సమయంలోకూడ యెషయా బిగ్గరగా రోధించడానికి కారణం రాబోవుచున్న దుర్భర పరిస్థితులు చూచి నిరుత్సాహంతో నిస్పృహతో నిండిపోయినందునే. సన్హెరీబు పై పొందిన అద్భుతమైన విజయాన్ని చూచి అది వారి పశ్చాత్తాపానికై పిలుపు అని గ్రహించక ఆ హెచ్చరికను విస్మరించి మరింత పాపంలోకి దిగజారిపోవడమే. ఈ మహా అద్భుతమైన సందేశాన్ని వారు చులకనగా తీసుకొని అది ఒక శెలవు దినంగా భావించారు. యిలాంటి అవకాశాలు అనుకూల పరిస్థితులు ఎన్ని వస్తున్నాయో మన వైఖరి ఎలావుందో అన్న సంగతిని మనం ఒక్క నిమిషం నిమ్మళించి ఎంతో తగ్గింపుతో ఆలోచించేలా ఈ వాక్య భాగం మనలను చేస్తుంది.

*మన స్థానంలో మరెవరో ఉండరు అన్న సంగతి మనం గ్రహిస్తున్నామా?* ప్రతి వ్యక్తి దేవుని ముందు వ్యక్తిగత బాధ్యత వహించవలసినదే. ఈ సంఘటన ద్వారా దేవుడు ఒక గుంపుపై తీర్పుతీర్చడు గాని వ్యక్తిగతంగా ప్రతి వ్యక్తికి తీర్పు తీర్చును అని జ్ఞాపకం చేస్తుంది. ఆయన ప్రతివారిని చూచును. ఒక దేశంగా యూదా తనకు లభించిన విజయాన్ని ఇతరులెవరూ చేయని రీతిగా చరిత్ర పుటల్లోకి ఎక్కించవచ్చునేమో కాని దేవుడు ప్రతి వ్యక్తి యొక్క హృదయాన్ని వారి ఆలోచనలను తన తూనిక (త్రాస్సు)లో బరువు తూస్తాడు

సుమా! దేవునిపై మీరు ఎలా ఆధారపడాలి అన్న దానిని గురించి యెషయా బోధించడానికి పూనుకున్నాడు. ఆ దేశం యొక్క అత్యవసర పరిస్థితులను ఆ సమయానికైన అక్కరలను గూర్చి హిజ్కియా దేవునికెంతో వినయంగా ప్రార్థన ద్వారా తెలియజేశాడు, వెంటనే దేవుడు అతని విజ్ఞాపనను విని ప్రత్యుత్తరమిచ్చినంతగా తన శక్తివంతమైన స్వహస్తముతో సహాయం చేశాడు. అయినప్పటికి దేవుడు యిలా ప్రతి వ్యక్తిని అడుగుచున్నాడు, "ఈ యుద్ధంలో నీ స్థానంలో నీవు నిలిచి నీ ధర్మం నీవు నెరవేరుస్తున్నావా? నీవు కేవలం ఒక ప్రేక్షకునిగానే ఉన్నావా లేదా పాల్గొనేవానిగా ఉన్నావా?" ఈ యుద్ధ సమయంలో విశ్వాసాన్ని కోల్పోయినవారిని ధైర్యపర్చడానికి అటు యెషయా భక్తి శ్రద్ధలుగాని హిజ్కియా భక్తిగాని సరిపోలేదు.

*విజయంతో విహరించినప్పటికి మన మీదికి నిందవస్తుందన్న సంగతి మనం అర్థం చేసుకుంటున్నామా?* సన్హెరీబు ఓడింపబడినప్పుడు యెరూషలేములో నిలిచియుండడంతో ఏం ప్రత్యేకత యున్నదో ఊహించుకుందాం. గతంలో జరిగిన గొప్ప వాటిని చూడలేదు గాని, విన్నవారైన మీ స్నేహితులు, ఆయా గ్రామాల్లో ఉన్నవాళ్ళు మిమ్మల్ని అమాయకంగా ప్రశ్నించడం మీరెప్పుడైనా గమనించారా? వాళ్ళిలా అంటారు, "ఆ రాత్రి జాములో ఈ చీకటి రాత్రిలో నీవేమిచేశావు?" "నీవు ప్రార్థన చేశావా లేక ఏడ్చావా? నీవు దేవునియందు నిజంగా నమ్మకముంచావా? లేదా అయ్యో నేనేంచేయలేను అంటు చేతులెత్తేవా?"

ఇంతగొప్ప విడుదల సమయంలో ఎంతోమంది AWOLగా[1] ఉన్నారు అంటున్నాడు యెషయా. అతని సూచన అభిప్రాయం ప్రకారం ఒక మంచి విశ్వాస సంఘం నుండి కూడ ఒక వ్యక్తి తప్పిపోవడం కూడ జరుగుతుందని గుర్తుచేయడం. అంతే కాదు అతడు ఎంతో శ్రమించి గొప్ప క్రైస్తవ పరిచర్య చేసినప్పటికి నిందలు భరించక తప్పదు అంటున్నాడు.

*ఒక సేవకుడనబడినవాడు తనకివ్వబడిన ఏ పెద్ద బాధ్యత లేదా చిన్న బాధ్యత (పని) యైనా తప్పక చేస్తాడు అన్న సంగతి మనం గ్రహించియుండవలెను.* ఇంకా తర్వాత వాక్య భాగంలో, షెబ్నా అనే వ్యక్తి పైకి తన దృష్టిని సారిస్తున్నాడు యెషయా. ఈ షెబ్నా అనేవాడు దేశాధ్యక్షుడు (ప్రైమినిస్టర్). ఇతడు ప్రజలకు సేవలందించడానికి బదులు తన పర్యవేక్షణలో ఒక సమాధిని కడుతున్నాడు. యెషయా తనకు సమాధి వ్యవహారం అవసరం లేదు అని అంటున్నాడు. ఇతనికి మారుగా ఎల్యాకీము తీసికోబడతాడు, యితడైతే వేరే స్థలానికి త్రోలివేయబడి ఒక అనామకునిగా మరణిస్తాడు.

సన్హెరీబు ముట్టడి ద్వారా ప్రజల వ్యతిరేక స్పందన మరియు షెబ్నా అతని స్థానాన్ని కోల్పోవడం జరగడం ద్వారా ఒక సేవకుడనబడినవాని విద్యుక్తధర్మం ఏంటి అని మనం గ్రహించగలం. ఈ ముట్టడి సమయంలో ఒక నిజమైన సేవకుడనబడినవాడేమి చేస్తాడు: కొందరు చాటుచాటున సేవచేస్తున్నారు. కొందరు బహిరంగంగా సేవచేస్తు నడి పిస్తున్నారు. సేవకులు అనబడినవారు నాయకులుగా కూడ వ్యవహరించవచ్చు లేదా సామాన్య ప్రజలైనవారుగా ఉంటే తెరవెనుక ఉంటూ గుర్తించలేని సేవచేస్తుండవచ్చు, కాని గుర్తింపు యివ్వగలిగేది వేరేవారికి సుమా! వారికి ఫలానా పని యివ్వబడింది అన్న దాన్ని పట్టించుకోకుండ నిజమైన సేవకుడు తన విద్యుక్త ధర్మాన్ని అతడు నెరవేర్చుచుంటాడు. వారెక్కడయున్నా దేవుని కోసం జీవిస్తారు. దేవుని నిర్ణయాలు దేవుని లక్ష్యాలు సాధించడానికి వారు వారి స్వార్థాన్ని ప్రక్కకు నెట్టివేసి త్యాగ నిరతతో సేవచేస్తునే ఉంటారు.

ఈ అధ్యాయం మనలను గొప్ప సత్యాలవైపుకు నడిపిస్తుంది. మనకళ్ళు తెరుస్తుంది.

హృదయాలకు నిజముగా అవసరమైనదేదో దానినే మనకందిస్తుంది. ప్రతివారి వైపు విజయం కావాలి అంటూ విజయం ప్రతిష్ఠలు చేస్తుంటే యెషయా మాత్రం ప్రతి వ్యక్తి యొక్క హృదయ వైఖరి దేవుని ఎదుట ఎలావుండాలా అంటూ ఆ విషయమై పని చేస్తున్నాడు. అతడు తన మేలు తన క్షేమాన్ని ప్రక్కకు పెట్టి (ఫణంగా పెట్టి) దేవుని ప్రజల ఆత్మీయ క్షేమం అభివృద్ధి కోసం పాటు పడినాడు. ఈ పాఠాలను మనం యెషయా చెబుతుంటే వినాలి: మన స్థానంలో మరెవరూ లేరు ఉండకూడదు. దేవుని మహా శక్తి సంపద ఎంతవున్నా మనం తప్పిపోవచ్చు సుమా! అయినప్పటికి సేవకుడు, తనకివ్వబడిన సేవ గొప్ప, కొద్ది పనియైన సరే తన విధిని తాను నెరవేర్చిరి, దేవుని మహిమార్థమై జీవిస్తాడు.

---

సూచన

[1]AWOL అనేది ఒక సంక్షిప్త పదము దాని అర్థం “శెలవులేకుండ గైరు హాజరు కావడం.” అది ఒకడు తన విధి నిర్వహణా బాధ్యతలను విడిచి తిరుగువాడని అర్థమిస్తుంది.

---

## వాక్యభాగాన్ని వివరించుట

**నీల్ ప్రయర్**

---

### ❖❖❖ షెబ్నాను గద్దెనుండి దింపుట ❖❖❖
### (22:15–25)

22వ అధ్యాయంలో రాజు యొక్క గృహ నిర్వాహకునిగా విచారణకర్తగా ఉన్న షెబ్నాను చూస్తున్నాము. యెరూషలేములోని రాజ మందిరంలోఒక ప్రాముఖ్యమైన యూదుడైయున్నాడు (15 వచనం). అక్కడ జరిగే వ్యవహారాలన్నీ ఎంతో చక్కగా జరగాలని అన్నింటిని పర్యవేక్షిస్తున్న వ్యక్తి, ఇంకా యితర పనులు, ఆహారం ఎలా సిద్ధపరచబడుతుంది? అక్కడ అన్ని సరిగ్గా ఉన్నాయా? లేనట్లయితే ఉండేటట్టు చూచేవాడు. రాజైన హిజ్కియా క్రింద ఒక అధికారిక సంచాలకునిగా ఉన్నాడు.

షెబ్నా గొప్ప సంపన్నుడు, అందుకే తనకోసం ఒక సమాధిని తొలిపించుకున్నాడు. కాబట్టి అతడు మరణించినప్పుడు అతని సొంత సమాధి అతనికున్నది. అసలు అతడేం ఆలోచిస్తున్నాడో ఏంచేస్తున్నాడో యెషయ తెలుసుకోవాలనుకున్నాడు. “ఇక్కడ నీ కేమి పని? ఇక్కడ నీ కెవరున్నారు? నీవిక్కడ సమాధిని తొలిపించుకొననేల?” (16 వచనం) అని “షెబ్నా నీవు తొలిపించుకొనిన సమాధిలోనీవు పడుకోవు” అంటున్నాడు యెషయా. ప్రభువు అతన్ని ఒక బంతిలాగా అటు కొట్టి ఇటు కొట్టి అష్షూరు ప్రాంతమంతా ఎగరవేస్తాడు. యిక అక్కడ అతడు చస్తాడు (17, 18 వచనాలు).

భూగర్భ శాస్త్ర పరిశోధకులు, వారి త్రవ్వకాల్లో హిజ్కియా కాలంనాటి ఒక సమాధి దానిమీద ఒక శిలా ఫలకాన్ని కనుగొన్నారు. ఆ శిలా ఫలకం మీద ఆ సమాధిలో పడుకో బెట్టిన వాడెవడో తెలుపుటకు ఆ సమాధి మీద పెట్టబడింది. ఆ శిలా ఫలకం కాల ప్రభావం వల్ల ఒక ప్రక్క పగిలింది. అందువల్ల ప్రారంభంలోవున్న పదం ఒకటి కొట్టుకు పోయింది. అయినప్పటికి ఈ వ్రాతయంతటిని బాగా సమీక్షచేస్తే “ఆ యింటపై అధికారియైన యెహు”

అని చదవబడుతుంది.

రాజు యింటి మీద అధికారులుగా ఎక్కువమంది లేరు. ఏదో ఒకరు లేక యిద్దరు మాత్రమే ఉండగలరు అంటే హిజ్కియా యింటిపై మాత్రమే. ఇక్కడ ఎరిగిపోయిన శిలాఫలకాన్ని ఆధారం చేసుకొంటు యిలా చెప్పియుండవచ్చు. "షెబ్నాను–యెహు" అంటే "షెబ్నా" అని అర్థమొస్తుంది. అందుచేత 22వ అధ్యాయంలో చెప్పబడిన వ్యక్తియొక్క సమాధియిది అయ్యుండవచ్చునని భూగర్భ పరిశోధిక శాఖవారు అభిప్రాయపడుచున్నారు.

అసలు ఆ శిలాపలకం పగిలిపోకుండావుంటే ఎంత బాగుండేది అని నా అభిప్రాయం. అలాంటప్పుడు యిలాంటి అనుమానాలను అవరోధాలు కలిగేవికావు. బిబ్లికల్ ఆర్కియలాజీ[1] అనే తన పుస్తకంలో Jack Lewis గారు ఈ సందర్భాన్ని గురించి బాగా చర్చించినారు. ఈ సందర్భంలో యిదొ చర్చనీయాంశమవుతుంది. ఆ కాలం, అది వ్రాయబడిన సమయాలు, హిజ్కియా యింటిపై ఉన్న కొద్దిమంది అధికారులున్నారన్న వివరణ గురించి ఆలోచిస్తే వాస్తవంగా యీ సమాధి షెబ్నాది అని తెలుస్తుంది.

షెబ్నా గద్దె దించబడబోవుచున్నాడు (19 వచనం). అతని తదనంతరం ఎల్యాకీము అధికారానికొస్తున్నాడు (20 వచనం). ఎంతో బాధ్యతాయుతమైన ఇంటి యజమానిగా కొత్తగా యితడు చేపట్టబోవుచున్నాడు. గతంలో షెబ్నా చేపట్టిన బాధ్యత ఎల్యాకీముదై యుంటుంది (21ఎ వచనం). ఇంకా యెషయా యిలా అంటున్నాడు, "అతడు యెరూషలేము నివాసులకును యూదా వంశస్థులకును తండ్రియగును" (21బి వచనం).

22వ వచనంలో ఎంతో సుందరమైన తలంపు కనిపిస్తుంది:

> నేను దావీదు ఇంటితాళపు అధికారభారమును అతని భుజముమీద ఉంచెదను.
> అతడు తీయగా ఎవడును మూయజాలడు.
> అతడు మూయగా ఎవడును తీయజాలడు.

మరోవిధంగా చెప్పాలంటే షెబ్నాకు రాజ మందిరములో ఎంతో చొరవయున్నదో అంత చొరవ స్వతంత్రాధికారం యితనికి కూడ యున్నది. అతడు అంతటా తిరిగి పర్యవేక్షించగలడు.

ఎల్యాకీమును మంచి అధికార స్థానంలో నిలిపి స్థిరపరుస్తానని దేవుడు తెల్పియున్నాడు అనగా "ఒకడు దిట్టమైన చోట మేకు కొట్టినట్టు నేను అతని స్థిరపరచెదనంటున్నాడు." అతడే స్థితిలోవస్తాడంటే, "అతడు తన పితరుల కుటుంబమునకు మాన్యతగల సింహాసనముగా నుండును …" (23, 24 వచనాలు). తర్వాత యెషయా మరొక రాజు గురించి మాట్లాడుతున్నాడు "… ఆ దినమున దిట్టమైన చోట స్థిరపరచబడిన ఆ మేకు ఊడదీయబడి తెగవేయబడి పడును …" (25 వచనం).

మరలా షెబ్నాను గూర్చి ఎల్యాకీమును గూర్చి యెషయా 36వ అధ్యాయంలో ప్రస్తావించ బడింది. ఈ అధ్యాయం యొక్క ప్రత్యేకత ఏమంటే, క్రీ.పూ. 701లో అష్షూరు రాజైన సన్హెరీబు యొక్క దండయాత్రను గురించి: "హిల్కీయా కుమారుడును రాజు గృహనిర్వాహకుడునునైన ఎల్యాకీమును శాస్త్రియగు షెబ్నాయును, రాజ్యపు దస్తావేజులమీదనున్న ఆసాపు కుమారుడగు యోవాహును వారియొద్దకు పోయిరి" (3 వచనం). ఇప్పటికింకా షెబ్నా త్రోసివేయబడలేదు, ఏదో ఒక శాస్త్రిగా ఉండడానికి అధోగతికి త్రొక్కబడినాడు; అయినా అక్కడక్కడే తచ్చట్లాడు తున్నాడు.

సూచన

[1]Jack P. Lewis, *Archaeological Backgrounds to Bible People* (Grand Rapids, Mich.: Baker Book House, 1971), 110.

## ❖❖❖ "లెబానోను అరణ్య గృహము" ❖❖❖
## (22:8)

"లెబానోను అరణ్యగృహము" యెషయా 22:8 వచనం దేవాలయ ప్రాంగణంలోని ఒక భవనానికి సూచనగాయున్నది. ఈ ఆలయ ప్రాంతంలో యింకా ఆయా భవంతులు భవనాలున్నాయి, యిది కూడ అలాంటి వాటిల్లో ఒకటి. "లెబానోను అరణ్య గృహము" ఆయన గృహానికిదొక గొప్ప కళను సంతరిస్తుంది, పతకాలు ప్రశంశా పత్రాలు నిలువయుంచే గది అది.

మొదటి రాజులు 7వ అధ్యాయం సొలొమోను దేవాలయ నిర్మాణ సమయంలో ఈ గృహం గురించి ప్రస్తావించడం జరిగింది:

> సొలొమోను పదుమూడు సంవత్సరములు తన నగరును కట్టించుచుండి దానినంతటిని ముగించెను. మరియు అతడు లెబానోను అరణ్యపు నగరును కట్టించెను; దీని పొడుగు నూరు మూరలు, వెడల్పు ఏబది మూరలు, ఎత్తు ముప్పది మూరలు, నాలుగు వరుసల దేవదారు స్తంభముల మీద దేవదారు దూలములు వేయబడెను (1, 2 వచనాలు).

ఈ వాక్య భాగం ఏమని చెప్పుచున్నదంటే, ఇశ్రాయేలీయులు వారి బంగారు కవచాలను ఆ దేశానికి సంబంధించిన అత్యంత విలువైన సంపదను యిక్కడ దాచియుంచారని, అంతేగాక దేశ సౌభాగ్యాన్ని, యితర సంపత్తిని నిలువయుంచే ఒక ప్రదర్శన శాలగా యిది చెలామణి అయింది.

తర్వాత, చాలా కాలానికి ఐగుప్తు రాజైన షీషకు రెహబాము పై దండెత్తి ఈ ఖజానాలను కొల్లగొట్టాడు:

> రాజైన రెహబాముయొక్క అయిదవ సంవత్సరమందు ఐగుప్తురాజైన షీషకు యెరూషలేము మీదికి వచ్చి, యెహోవా మందిరపు ఖజానాలోని పదార్థములను, రాజనగరుయొక్క ఖజానాలోని పదార్థములను ఎత్తికొని పోయెను, అతడు సమస్తమును ఎత్తికొనిపోయెను; సొలొమోను చేయించిన బంగారపు డాళ్లను ఎత్తికొని పోయెను. రాజైన రెహబాము వీటికి మారుగా ఇత్తడి డాళ్లను అతడు చేయించి, రాజనగరు ద్వారపాలకులైన తన దేహసంరక్షకుల అధిపతుల వశము చేసెను (1 రాజులు 14:25–27).

షీషకు తీసుకున్న విలువైన వస్తువులన్నీ లెబానోను అరణ్య గృహమునుండే. ఈ భవనం గురించి బైబిల్లో అనేక పర్యాయాలు ప్రస్తావించబడింది (1 రాజుల 7:2; 10:17, 21; 2 దినవృత్తాంతములు 9:16, 20). ఎలాగైనప్పటికి యెషయా కాలంలో ఈ స్థలం బంగారు కవచాలు ప్రదర్శించబడే ఒక ప్రదర్శన శాలగా మాత్రం వాడబడలేదు. కాని ఆయుధ సంపత్తిని భద్రపరచే ఖజానాగా మాత్రం మిగిలింది.